క్లుప్తంగా

ప్రభుత్వానిది మానవతా దృక్పథం



బాధితుడు గోరేమియాకు ఎల్‌ఓసీ లెటర్ అందించిన ఎమ్మెల్యే ఆదినారాయణ

చండ్రుగొండ: రాష్ట్రంలో మానవతా దృక్పథం ఉన్న ప్రభుత్వం ఏర్పాటైందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోరేమియాకు వైద్యచికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే జారే సోమవారం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎవరూ అనారోగ్యం పాలైన భయపడొద్దని ప్రభుత్వం సాధ్యమైనంత వరకు ఆర్థికసాయం అందించి వైద్య అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, మచ్చా కుమార్, ఎస్డీ సైదా, పి.మంగయ్య, యాకుబ్ పాల్గొన్నారు.

వృద్ధులకు వితరణ

అశ్వాపురం: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతరాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ వితరణగా అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాటిపాముల అయిలయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి, గోసుల రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ పూజలు

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజలను ఆలయ అర్చకులు రాఘవశర్మ సోమవారం నిర్వహించారు. మొదటి రోజు మహాగణపతి పూజ పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠ, సకల దేవత భద్రమండలి పూజ, సకల దేవత కలశ స్థాపనదంపతుల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు శివరామకృష్ణ-పద్మజ, రుకొండ శివరామకృష్ణ-సరోజినీ, వియ్యపు అనిల్-రేణుక దంపతులు, చెర్ల వాస్తవ్యులు పెద్దాడ శివకృష్ణ కాంత్, కుటుంబ సభ్యులు గోగినేని శ్రీనివాసరావు-భారతి దంపతులు, ప్రజలు పాల్గొన్నారు.

ములకలపల్లి ఎస్సైగా రాజమౌళి



ములకలపల్లి: ములకలపల్లి పీఎస్ ఎస్సైగా ఎం. రాజమౌళి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సై పనిచేసిన సాయికిషోర్ రెడ్డి అకస్మికంగా బదిలీకాగా, కొత్తగూడెం ఓఎస్డీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజమౌళి ట్రాన్స్‌ఫర్‌పై ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా 'సాక్షి'తో మాట్లాడుతూ ... శాంతిభద్రతల పరిరక్షణే ప్రధానచ కర్తవ్యమని ఎస్సై రాజమౌళి స్పష్టం చేశారు.

ఏఐటీయూసీని గెలిపించాలి

మణుగూరురూరల్: కార్మికుల న్యాయమైన కోర్కెలు నెరవేరాలంటే ఏఐటీయూసీని గెలిపించాలని ఆ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రటరి మిర్యాల రంగయ్య కోరారు. సోమవారం మణుగూరు ఏరియాలోని పికె ఓసి2, కేసీహెచ్‌పీలలో జరిగే ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. అనంతరం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రేపు జరిగే ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, నాయకులు రామనరసయ్య, మేకల ఈశ్వరరావు, జి పుల్లారావు, ఆవుల నాగరాజు, గంగాధర్, శ్రీనివాసరావు, సురేందర్, సుబాని, సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, కుటుంబరావు, శ్రీనివాసరావు, రవికుమార్, సాయిప్రకాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించాలి

మణుగూరురూరల్: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, సుధాకర్‌లు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీపీఐ అనేక చారిత్రాత్మక పోరాటాలకు వేదికై డిసెంబర్ 26, 1925లో కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు సీపీఐ ప్రజల పక్షాన ముందుండి పోరాడుతుందన్నారు. నేడు జరగబోయే సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం క్రిస్మస్ వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. క్రైస్తవులు తెల్లవారుజాము నుంచే చర్చిలకు వెళ్లారు. అక్కడ దేవునికి గీతాలు ఆలపించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు, సంఘ పెద్దలు, రాజకీయ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వం పంపిణీ చేసిన క్రిస్మస్ కానుకలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. మందిరాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించాయి. పలువురు పాస్టర్లు, నాయకులు మాట్లాడుతూ.. యేసుక్రీస్తు చూపిన శాంతిమార్గం నేటి సమాజంలో అనుసరణీయమని అన్నారు. – సాక్షి నెట్‌వర్క్



గుండాల చర్చిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



మణుగూరురూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



చర్లలోని చర్చిలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భద్రాచలం: ఎమ్మెల్యే వెంకట్రావ్‌కు స్వాగతం పలుకుతున్న పాస్టర్లు



ములకలపల్లి: తాళ్లపాయ చర్చిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



కరకగూడెం: చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రేగా కాళిక, చిన్నారులు



దమ్మపేట: క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎస్సై రవికుమార్, పాస్టర్లు



భద్రాచలంటౌన్: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



చండ్రుగొండ: గానుగపాడు చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న సంఘస్తులు



అశ్వారావుపేటరూరల్: చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు జూపల్లి రమేష్



అశ్వారావుపేటరూరల్: క్రిస్మస్ ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు



అశ్వారావుపేట: సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్..



చర్ల: కుదునూరులోని సెంట్ మేరీస్ చర్చిలో ప్రార్థనలు..



చర్ల: రాళ్లగూడెంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు..

గడియారం గుర్తుపై ఓటు వేయండి

మణుగూరురూరల్: రేపు జరిగే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్మికులను కోరారు. మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భగనిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులందరికి న్యాయం జరగాలంటే ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలన్నారు. ఐఎన్‌టియుసి గెలిస్తేనే కార్మికుల హక్కులు పరిరక్షించబడడమే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్మికులు విజ్ఞతతో ఆలోచించి ఐఎన్‌టియుసిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామా శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపిపి కరివేద వెంకటేశ్వరరావు, ఎంపిటిసి జి కోటేశ్వరరావు, బ్రాంచ్ నాయకులు బోగా రాజలింగు, రాంశెట్టి కృష్ణచేతన్, కరుణాకర్, పెదనాగయ్య, శివకుమార్, ప్రతాప్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం సమస్యపై వినతి

అశ్వాపురం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం గత 14 నెలలుగా తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఆధార్ సేవలను పునరుద్ధరింపజేయాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆధార్ కేంద్రం, మీసేవ కేంద్రం నిర్వాహకుడు వెలమ రాజేందర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. మణుగూరులో ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పాయంకు కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేసి ఉన్నతాధికారులతో మాట్లాడి మండల ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారి నెహ్రూ, పర్శబోయిన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు

ములకలపల్లి: ములకలపల్లికి చెందిన వ్యాపారి నాగుబండి సందీప్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఖమ్మంలోని స్వగృహంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన సందీప్ కుటుంబీకులు పుష్పగుచ్ఛం అందజేశారు. దుశ్శాలువతో సత్కరించారు.

సొంతింటి కల నెరవేరుస్తాం

మణుగూరురూరల్: సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కార్మికుల సొంతింటి కల, వడ్డీ లేని రుణాల హామీలను నెరవేరుస్తామని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, సమాచార, ప్రసార, సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2లో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని, ఇందుకు గత ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల ఉద్యోగాలలో సింగరేణి ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామన్నారు. కార్మికుల సొంత ఇంటి కల కోసం 250గజాల స్థలాన్ని కేటాయించి వడ్డీ లేని రుణాన్ని మంజూరు చేస్తామన్నారు. కార్మికులకు మెరుగైన వైద్య కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రేపు జరిగే గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం, మెరుగైన సంక్షేమం కోసం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపించాలని కార్మికవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరి సి.త్యాగరాజన్, నాయకులు శంకర్‌నాయక్, వెలగపల్లి జాన్, రాజలింగు, పెదనాగయ్య, కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

పొంగులేటికి వినతులు

సింగరేణి సంస్థ పరిరక్షణకు, కార్మిక ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, ప్రసార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సింగరేణి ఓసీ-2 కార్మికులు వినతిపత్రం అందజేశారు. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇఫ్టూ ఏరియా అధ్యక్షుడు మంగీలాల్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యల పట్ల మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

వాజ్‌పేయి జయంతి

చర్లరూరల్: దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల బీజేపీ సీనియర్ నాయకుడు యడవల్లి శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోకన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గంజి వెంకట్రావు, కొండేటి చంద్రశేఖర్, చిడెం లీలా జగన్మోహన్ రావు, మద్దెల ఉదయ్, ఉపేంద్ర, పగడాల శ్రీధర్, శివ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మారావు ఆధ్వర్యంలో సోమవారం వాజ్‌పేయి జయంతిని పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్ రావు, వెంకన్న, చక్రవర్తి, కోటేశ్వరి, కేశవ్, శ్రీనివాస్, శ్రీహరి, సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం ఆవిష్కృతమైంది..

కరకగూడెం: తెలంగాణ ప్రజలు కోరుకున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్టంలో ఆవిష్కృతమైందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్సే తమ ఆశలకు జీవం పోయగలదని భావించి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పర్చుకుని, దొరల పాలనకు చరమగీతం పాడారని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రజా ప్రభుత్వంలో ప్రజల ముంగిటకు పాలన రాబోతుంద ని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వర్తింప చేయడం గ్యారెంటీఅని మాజీ సీఎం కేసీఆర్‌లా అధికారం కోసం అప్పటికప్పుడు హామీలు గుప్పించడం.. ప్రజలను నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్‌కు తెలియదని స్పష్టం చేశారు. సమావేశంలో భట్టుపల్లి సర్పంచ్, నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరరావు, రేగళ్ల సర్పంచ్ కుంజ వసంతరావు, ఉప సర్పంచ్ బాడిశ లక్ష్మీనారాయణ, చిరుమళ్ల ఉప సర్పంచ్ కోరం వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షుడు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాడు చందా వెంకటరత్నమ్మ, కార్యదర్శులు షేక్ రఫీ, చంద నాగేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, భూక్య అర్జున్, తోలెం నారాయణ, కోరగట్ల విశ్వనాథం, కార్యకర్తలు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇక్బాల్ హుస్సేన్

వైద్య ఖర్చులకు 'చేయూత'

బూర్గంపాడు: మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ కాశీమ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ కాశీమ్ వైద్యఖర్చులకు కూడా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. రెండునెలల నుంచి అతని ఆరోగ్య పరిస్థితి బాగా క్షీణించింది. ఈ విషయం తెలిసిన మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ కాశీమ్ వైద్యఖర్చులకు సోమవారం రూ 6వేల ఆర్థికసాయమందించారు. భవిష్యత్‌లో కూడా కాశీమ్ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సంకా సురేష్, బాల నారాయణరెడ్డి, షేక్ మదార్, మౌలానా, జమాల్, పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా అంతేనా?



కొట్టుకుపోయిన బీటీ రోడ్డు..

అశ్వారావుపేటరూరల్: మిచాంగ్ తుపానుతో ఉప్పొంగిన వాగు వరద కారణంగా ఓ గ్రామీణ రహదారి పలు చోట్ల కుండిపోయి ప్రమాదకరంగా మారింది. జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించిన మోక్షం కలగలేదు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నారంవారిగూడెం నుంచి అచ్యుతాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందే బీటీ రహదారిను నిర్మించారు. కాగా ఈ నెల తొలివారంలో వచ్చిన మిచాంగ్ తుపానుతో వరద ప్రవహానికి బీటీ రహదారి పెద్ద స్థాయిలో కోతకు గురైంది. అంతేకాదు కల్వర్టు పైపులు సైతం బయట పడే విధంగా ఇక్కడ దారి దెబ్బతిన్నది. ఇదే మార్గాన్ని తుపాను నేపథ్యంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల సైతం స్వయంగా పరిశీలించి, మరమ్మతులు చేయించాలిన అధికారులను ఆదేశించారు. కానీ నేటికి దీని గురించి పట్టించుకునే నాధులే లేరు. దాంతో ఈ దారి ప్రమాదకరంగా ఉండగా, రాత్రివేళలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

సమాజ సేవలో 'స్ఫూర్తి'

- ఏళ్ల తరబడి చేస్తున్న భారజల కర్మాగార అధికారులు, ఉద్యోగుల
- గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ పేరుతో సేవలు



గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

అశ్వాపురం: ఉద్యోగమే పరమావధిగా కాకుండా నిరుపేదలకు సహాయం చేయాలనే ఆలోచనతో గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్‌ను స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు మణుగూరు భారజల కర్మాగారం అధికారులు, ఉద్యోగులు. చేయి చేయి కలిపి తమ వంతు ఆర్థిక సహాయం అందించి నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, వ్యాధి గ్రస్తులకు, విద్యార్థులకు వివిధ రకాలుగా చేయూతనందిస్తున్నారు. గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

2009లో ఏర్పాటు..

భారజలకర్మాగార అధికారులు, ఉద్యోగులు తొలుత 225 మంది సభ్యులతో కలిసి సెప్టెంబర్ 9, 2009న గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్‌ను స్థాపించారు. ఆనాటి భారజల కర్మాగారం సీజీఎం వేణుగోపాల్ చేతుల మీదుగా ఇది ప్రారంభించారు. అధికారులు, ఉద్యోగులు ప్రతి నెలా తమ వేతనం నుంచి కొంత నగదును ఫౌండేషన్ ఖాతాలో జమచేస్తారు. ప్రస్తుతం ఫౌండేషన్ సభ్యులు సంఖ్య 570కి చేరారు. ప్రారంభంలో సభ్యులు చెల్లించే నిధి నెలకు రూ.27 వేలు ఉండగా ప్రస్తుతం నెలకు రూ.59 వేలు ఫౌండేషన్ ఖాతాలో జమ అవుతోంది.


ఎన్నో సేవా కార్యక్రమాలు..

గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు దాదాపు రూ.కోటికి పైగా ఖర్చు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. వరదబాధితులకు పులిహోర ప్యాకెట్లు, బియ్యం, దుప్పట్లు పంపిణీ, కృత్రిమ అవయవాల వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు, వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ, వ్యాధి బాధితులకు, నిరుపేద విద్యార్థులకు పైచదువుల కోసం ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూపదుస్తులు, స్కూల్‌బ్యాగ్స్, నోటు బుక్స్, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు వంటి ఎన్నో కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.

వ్యయప్రయాసలతో కార్యక్రమాలు..

గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 ఏండ్లలో పదకొండు సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. 1200 మంది రక్తదాతల నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ వారు రక్తం సేకరించారు. కృత్రిమ అవయవాల శిబిరాలు ఆరు సార్లు నిర్వహించి రూ.24లక్షల 50వేలతో వికలాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు అందజేశారు. రూ.20 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, ప్లేట్లు, బాలికలకు సైకిళ్లు, చదువులో రాణించిన విద్యార్థులకు తరగతుల వారిగా నగదు బహుమతులు అందజేశారు. రూ.2లక్షల 65వేలతో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కళ్లజోళ్లు అందజేసి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారు. అశ్వాపురం మండలంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం, సరోజ మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ భద్రాచలం లోని వృద్ధులకు 2012 నుంచి 2023 వరకు రూ.26 లక్షలతో ప్రతి నెల నిత్యావసర వస్తువులు, బట్టలు అందజేశారు. రూ.22 లక్షల 60వేలతో మెడికల్ క్యాంపులు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఇంజనీరింగ్ విద్యార్థులకు చేయూత, ఇళ్లు కాలిన వారికి ఆర్థిక సహాయం, రోగులకు నెలవారి మందులు అందజేశారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో 280 మందికి రూ.2లక్షల 94వేల తో నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో ఇక ముందు కూడా కొనసాగనున్నాయి.

14 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు



గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఉద్యోగులందరూ ప్రతి నెలా తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేస్తున్నారు. రూ.1 కోటితో సేవా కార్యక్రమాలు నిర్వహించాం. రోగులు, విద్యార్థులు, వృద్ధాశ్రమాలు, వరద బాధితులు, నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాం. 11 సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించి 1200 మంది నుంచి రక్తం సేకరించాం.

– ఎం.చౌతన్య, కన్వీనర్, గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్